నమస్తే తెలంగాణ
సంగారెడ్డి
I | హైదరాబాద్, బుధవారం 16 అక్టోబర్ 2024 | SANGAREDDY

వేతనాలు ఇప్పించాలని ఏఈవోల వినతి

వినతిపత్రం ఇస్తున్న బెట్‌సోర్సింగ్ ఏఈవోలు

సిద్దిపేట కలెక్టరేట్,అక్టోబరు 15: నాలు గేండ్లుగా విధులు నిర్వహిస్తు న్నామని, సరిగ్గా వేతనాలు ఇవ్వక పోవ డంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అవుట్ సోర్సింగ్ ఏఈవోలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లో డీఏవోకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిజిటల్ క్రాప్ సర్వే యాప్ డౌన్‌లోడ్ చేసు కొని పంటల వివరాలు నమోదు చేయా లని తమకు ఆదేశాలు జారీ చేశారని, డిజిటల్ క్రాప్ సర్వేతో పని ఒత్తిడి, ఖర్చులు పెరుగుతాయని తెలి పారు. ఫీల్డ్‌లో పనిచేసే తమకు జీవిత బీమా కల్పిస్తే కుటుంబాలకు ధీమా ఉంటుందని విజ్ఞప్తి చేశారు.

ఐఐటీహెచ్, కెన్యా ఇన్నోవేషన్ ఏజెన్సీ ఎంవోయూ

సంగారెడ్డి, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ): సాంకేతిక రంగంలో పరిశోధనలు, కొత్త ఆవిష్కరణ లపై కలిసి పనిచేసేందుకు ఐఐటీ హైదరాబాద్, కెన్యా నేషనల్ ఇన్నోవేషన్ ఏజెన్సీ పరస్పరం అంగీకారం కుదుర్చుకున్నాయి. మంగళవారం ఐఐటీ హైదరా బాద్ డైరెక్టర్ బీఎస్ మూర్తి, కెన్యా నేషనల్ ఇన్నోవే షన్ ఏజెన్సీ సీఈవో డాక్టర్ టోనీ కె.ఓమ్వాననీ కెన్యా ఇన్నోవేషన్ నెక్సస్ చార్టర్‌పై సంతకాలు చేశారు. కెన్యా నేషనల్ ఇన్నోవేషన్ ఏజెన్సీ ప్రతినిధులు, 11 కెన్యా విశ్వవిద్యాలయాల సీనియర్ సభ్యులు రెండు రోజుల పాటు ఐఐటీ హైదరాబాద్‌లో పర్యటించారు. కెన్యా పార్లమెంట్ సభ్యులు ఎడిత్‌వేతి నైన్జే, అమీనా డికా అబ్దుల్లాహి ప్రత్యేక అతిథులుగా ఐఐటీహెచ్‌ను సందర్శించి ఇంక్యుబేటర్ సెంటర్, ఇతర ఫెసిలిటీ లను పరిశీలించారు. ఐఐటీహెచ్ ప్రొఫెసర్లు సూర్యకు మార్, తరుణ్‌కాంతి పాండా, ధృవ్‌గుప్తా కోర్సులు, నూతన ఆవిష్కరణలు, స్టార్టప్ కంపెనీలు, తదితర అంశాల గురించి వారికి వివరించారు. అనంతరం ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

సంగారెడ్డి జిల్లా సంజీవన్‌రావుపేట్‌లో మురికిమయంగా ఉన్న బావిలోని నీరు

సంజీవన్‌రావుపేట్‌లో బీసీ కాలనీలోని నీటి ట్యాంకు

ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డిని ప్రశ్నిస్తున్న సంజీవన్‌రావుపేట్‌లో గ్రామస్తులు (ఫైల్)

మిషన్ భగీరథపై నిర్లక్ష్యపు నీడలు

కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి సంజీవన్‌రావుపేట్ ఘటనే సాక్ష్యం

చిన్నపాటి మరమ్మతులకు రోజుల తరబడి కాలక్షేపం

ప్రభుత్వ పర్యవేక్షణ లోపానికి రెండు నిండు ప్రాణాలు బలి

అధికారుల అలసత్వంపై సర్వత్రా విమర్శలు

చేతులు కాలాక ఆకుల కోసం వెతికినట్లుంది సర్కారు పనితీరు. సంగారెడ్డి జిల్లా సంజీవన్‌రావుపే ట్‌లో మిషన్ భగీరథ నీరు సరఫరా కాని పరిస్థితుల్లో కలుషిత బావి నీటిని తాగి ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, మరో వంద మందికి పైగా అస్వస్థతకు గురైన విషాదకర సంఘటన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిలువుటద్దంగా నిలుస్తున్నది. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మిషన్ భగీ రథ పథకం పట్టణాలు మొదలుకుని మారుమూల తండాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిం చిందనడంలో అతిశయోక్తి లేదు. పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు నారాయణఖేడ్ నియో జకవర్గంలో కలుషిత నీరు తాగి ఇంత పెద్ద ఎత్తున అస్వస్థతకు గురైన ఘటనలు కాని మరణాలు సంభవిం చిన సందర్భాలు పెద్దగా లేవనే చెప్పాలి. మండుటెండల్లోనూ ప్రతి తండాకు తాగునీటి దాహార్తి తీర్చిన ఘనత మిషన్ భగీరథ పథకానిది. కేసీఆర్ ప్రభుత్వంలో సమర్థవంతంగా అమలైన మిషన్ భగీరథ పథకం ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో ఎందుకు కొనసాగడం లేదనే ప్రశ్నకు ఈ పథకంపై నిర్లక్ష్యపు నీడలు అలు ముకున్నాయనే సమాధానమే వినిపిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వంలోని అధికారులే ఇప్పుడూ పథకాన్ని పర్యవేక్షిస్తుండడం, వందశాతం పనులు పూర్తిచేసి నిరాటంకంగా నీరందిస్తున్న క్రమంలో ఎనిమిది నెలల్లో తరుచూ నీటి సరఫరా నిలిచిపోవడం, నీటి సరఫరా పునరుద్ధరణకు రోజుల తరబడి జాప్యం జరగడం గమ నిస్తే ఈ పథకంపై ప్రభుత్వ చిత్తశుద్ధి కొరవడిందనే విషయం తేటతెల్లమవుతున్నది.

సాంకేతిక లోపంతోనే నీటి సరఫరాకు అంతరాయం..

మిషన్ భగీరథలో భాగంగా పెద్దారెడ్డిపే ట్ సబ్‌స్టేషన్‌లో గొర్రెకల్ వద్ద ఏర్పాటు చేసిన రెండు మోటర్లలో తలెత్తిన సాంకేతిక లోపాలతో నారాయణఖేడ్ నియోజకవర్గా నికి నీటి సరఫరా నిలిచిపోయినట్లు తెలు స్తున్నది. దసరా పండుగకు ముందు నీటి సరఫరా నిలిచిపోయిన నేపథ్యంలో పండు గను దృష్టిలో ఉంచుకుని యుద్ధప్రాతిపది కన చర్యలు చేపట్టి నీటి సరఫరాను పున రుద్ధరించాల్సి ఉండగా, పండుగకు మూడు రోజుల ముందు పండుగ మరు సటి రోజు వరకు నీటి సరఫరా జరగలేదం టే అధికారుల అలసత్వం, ప్రభు త్వ పర్య వేక్షణాలోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. గతంలో ఎలాంటి లోపాలు తలెత్తినా ఆగ మేఘాల మీద అధికారులు రంగంలోకి దిగి సత్వరమే లోపాన్ని సవరించి నీటిని పునరుద్ధరించేవారు. సంజీవన్‌రావుపేట్ ఘటనతో మిషన్ భగీరథ నీటి సరఫరాపై జరుగుతున్న నిర్లక్ష్యం వెలుగు చూసినప్ పటికీ, కొన్ని నెలలుగా తరుచూ నీటి సరఫ రాకు అంతరాయం కలుగుతున్నట్లు పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. లోపా న్ని సవరించి నీటిని పునరుద్ధరించడంలో జరిగిన జాప్యం కారణంగా రెండు నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

ప్రత్యామ్నాయం కరువైన అనివార్యత..

నారాయణఖేడ్ మండలంలో పెద్ద పంచాయతీల్లో సంజీవన్‌రావుపేట్ ఒకటి. ఈ గ్రామంలో 800 కుటుంబా లు, 3700ల జనాభా ఉంది. మిషన్ భగీ రథ పథకం ద్వారా గ్రామానికి సరిపడే రీతిలో నాలుగు ఓహెచ్ఎస్ఆర్ నీటి ట్యాంకులను నిర్మించి, అందుకు అవస రమైన పైప్‌లైన్, ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు చేశారు. దీనికి తోడు గ్రామంలో 12 బోరు మోటర్లు ఉండగా, నిర్వహణా లోపంతో తొమ్మిది బోరు మోటర్లు కుం టుపడగా, కేవలం మూడు మాత్రమే పనిచేస్తున్నాయి. కుంటుపడిన బోరుమో టర్లను పునరుద్ధరించిన పక్షంలో బోరు మోటర్లను వినియోగించుకునే వారమని, ఈ ఉపద్రవం తమ గ్రామానికి వచ్చేది కాదని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలోని ఒక కాలనీకి నీటిని అందిం చేందుకు అధికారులు బావి నీటిని ట్యాంకు ద్వారా కాలనీ ప్రజలకు సరఫరా చేయ డమే కలుషితనీటికి కారణమైంది. సదరు బావిలో కుక్కలతో పాటు ఇతర జంతువులు, పక్షుల కళేబ రాలు ఉండడం, అదే బావిలోని నీటిని సరఫరా చేయడం కూడా ప్రభుత్వ సిబ్బందికి ప్రజలపై పట్టింపులేని తనానికి నిదర్శనంగా చెప్పవచ్చు. మిషన్ భగీరథ పథకానికి ప్రత్యామ్నాయం కరు వైన అనివార్య పరిస్థితుల్లోనే ఈ సంఘటన చోటు చేసుకుందని గ్రామస్తులు పేర్కొనడం గమనార్హం.

ఎమ్మెల్యే వ్యాఖ్యలతో ప్రజాగ్రహం

సోమవారం సంజీవన్‌రావుపేట్ గ్రామా నికి సందర్శించిన స్థానిక నారాయణ్‌ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు గ్రామస్తుల ఆగ్రహానికి కారణమయ్యాయి. మిషన్ భగీరథ పథకం విఫలం కావడం, నీరు సక్రమంగా సరఫరా కాకపోవడం మూలంగా ఇలాంటి ఘటనలు జరుగుతు న్నాయని ఎమ్మెల్యే అన్నారు. దీంతో గ్రామ స్తులు జోక్యం చేసుకుని పథకం ప్రారంభమై నప్పటి నుంచి నీరు సక్రమంగా సరఫరా చేశా రని, నీరు సరఫరా అయినప్పుడు ఎలాంటి సమస్య రాలేదన్నారు. నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో తలెత్తిన సమస్యను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు ఎమ్మె ల్యేపై మండిపడ్డారు. దీంతో అక్కడే ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు కలుగజేసుకోవడంతో కాంగ్రెస్ కార్యకర్తలకు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుని తీవ్ర ఉద్రిక్త పరి స్థితి నెలకొనడంతో పోలీసులు రంగప్రవేశం చేసి బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులను నిలువరించారు. గ్రామంలో ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా అధికారు లకు ఆదేశాలు జారీ చేశామని, మిషన్ భగీ రథ నీరు సరఫరా కాని సందర్భాల్లో తీసుకో వాల్సిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఈ దుస్థితి

మిషన్ భగీరథ పథకం నిర్వహణలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణి తోనే మా గ్రామంలో ఈ దుస్థితి వచ్చింది. రోజుల తరబడి నీటి సరఫరా జరగకపోయినా అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకపో వడం దారుణం. ఇదే విషయమై గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సంజీవ్‌రె డ్డిని ప్రశ్నిస్తే గత ప్రభుత్వంపై, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రె డ్డిపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం. గ్రామంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితిని అదుపు చేసే విషయమై చర్యలు తీసుకోవాల్సిన ఎమ్మెల్యే రాజకీయంగా మాట్లాడడం కరెక్ట్ కాదు. సంజీవన్‌రావుపేట్‌లో నెలకొన్న సమస్య వల్ల ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరం.

-భూపాల్, మాజీ ఎంపీటీసీ, సంజీవన్‌రావుపేట్

మిషన్ భగీరథ నీరు రాకపోవడమే కారణం

దసరా పండుగకు మూడు రోజుల ముందు నుంచే మా ఊరికి మిషన్ భగీ రథ నీరు రావడం లేదు. ఊరిలో వెట ర్నరీ దవాఖాన దగ్గర ఉన్న బావిలో ఏర్పాటు చేసిన మోటరు ద్వారా బీసీ కాలనీలోని ట్యాంకుకు నీరు ఎక్కించి ఆ కాలనీ అంతటికి సప్లై చేశారు. ఆ మరుసటి రోజు నుండి ఒక్కొక్కరుగా వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురవుతూ పరిస్థితి ఇక్కడి దాకా వచ్చింది. బావిలో జంతువుల కళేబరాలు ఉన్నాయి. నీరు చాలా మురికిగా ఉండడం ఇవన్నీ అధికా రులు గమనించాలి. పండుగకు ఎలాగైనా నీరందించాలనే ఆత్రుతలో చేసిన తప్పిదం మా గ్రామస్తులకు శాపంగా మారింది.

- రాకేష్‌రెడ్డి, సంజీవన్‌రావుపేట్

ఇది అధికారుల నిర్లక్ష్యమే

ఊరిలో ఇంత మంది వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురి కావడా నికి అధికారుల నిర్లక్ష్యమే కారణం. నీటి సరఫరాను పునరుద్ధరించకపోవడం, కలుషితమైన బావిలోని నీటిని సరఫరా చేయడం ఇదంతా అధికారుల పొరపా టుగానే చూడాలి. ఇప్పటికైనా ఇటు వంటి సంఘటనలు జరగకుండా చూడాలి. పరిస్థితి పూర్తిగా తగ్గే వరకు వైద్యాధికారులు గ్రామంలో శిబిరం నిర్వహిం చాలి. జిల్లా అధికారులు కూడా పర్యవేక్షణ చేపట్టాలని కోరు తున్నా.

-ఉమైలా సాయిలు, సంజీవన్‌రావుపేట్

నేడు కొలువుల్లోకి కొత్త పంతుళ్లు

నియామక పత్రాలు అందజేసిన కలెక్టర్

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 15: డీఎస్సీ-2024లో ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు మంగ శవారం పాఠశాలలను కేటాయించారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఈవో ఎస్.వెంకటేశ్వర్లుతో కలిసి కలెక్టర్ వల్లూరు క్రాంతి కొత్త ఉపాధ్యాయులకు పాఠశాలలను కేటాయిస్తూ ఉత్తర్వులు అందజేశారు. మంగళవారం ఉదయం 9 గంటలకు సంగారెడ్డి జడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సెలింగ్‌కు నూతన ఉపాధ్యాయులు హాజర య్యారు. రెండు గంటలపాటు వేచి ఉన్న అభ్యర్థు లకు కౌన్సెలింగ్ వాయిదా పడిందని చెప్పడంతో ఆం దోళన చెందారు. అభ్యర్థులకు ఆందోళనకు దిగడంతో అధికారులు వారికి నచ్చజెప్పారు. దీంతో శాంతించి వెళ్లిపోయిన అభ్యర్థులకు మధ్యాహ్నం మరోసారి కాల్‌చేసి కౌన్సెలింగ్ ప్రారంభం అవుతుందని చెప్పారు. ఆ తర్వాత కౌన్సెలింగ్ ఆలస్యంగా ప్రారం భమైంది. సాయంత్రానికి అన్ని కేటగిరీల స్కూల్ అసి స్టెంట్లు, లాంగ్వేజ్ పండిట్లకు కౌన్సెలింగ్ పూర్తి కాగా, ఎస్‌జీటీలకు సంబంధించిన కౌన్సెలింగ్ దాదాపు అర్ధ రాత్రి వరకు కొనసాగింది.

సంగారెడ్డిలో ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేస్తున్న సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

వరి కోతలు మొదలైనా సెంటర్లు ప్రారంభించరా?

రైతుభరోసా ఇంకెప్పుడు ఇస్తారు.. రుణమాఫీ పూర్తిచేసేదెప్పుడు... హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 15: వరి కో తలు ప్రారంభమైనప్పటికీ గ్రామాల్లో ఇంకా కొను గోలు కేంద్రాలు ప్రారంభించడం లేదని హుస్నా బాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నా రు. హుస్నాబాద్‌లో మంగళవారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ.. రైతులను రాజులను చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం వారికిచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. వరికి బోనస్ ఇస్తామని చెప్పి నేడు కొర్రీలు పెట్టడం తగదన్నారు. అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నప్పటికీ రైతులకు పెట్టు బడి సహాయం ఇవ్వడం లేదని విమర్శించారు. రైతులకు రుణ మాఫీ చేస్తామని చెప్పిన సీఎం రేవంతరెడ్డి ఇచ్చిన మాటను ఎం దుకు నిలబెట్టుకోలేకపోయారని ప్రశ్నించారు. తక్ష ణమే పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుభరోసా చెల్లించాలని, రుణమాఫీ పూర్తి చేయాలని మంత్రిని, కాంగ్రెస్ నాయకులను రైతు లు నిలదీయాలని పిలుపునిచ్చారు. రైతులు అధైర్య పడవద్దని, తాము అండగా ఉంటామని, వర్షాలతో దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని సతీశ్‌కుమార్ డిమాండ్ చేశారు.

పింఛన్ల కోసం పాట్లు

కోహీర్, అక్టోబర్ 15 : ఆసరా పింఛన్ల కోసం దివ్యాంగులు నెలల తరబడి ఎదురు చూస్తున్నారు. ప్రతి మంగళవారం దివ్యాంగులు తమ పేర్లను నమోదు చేసుకొనేందుకు సంబంధిత మీసేవ కేం ద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. కోహీర్ మండలంలోని పలు గ్రామాల దివ్యాంగులు మీ సేవ కేంద్రాల బాటపడుతున్నారు. కానీ, తీరా అక్కడికి వెళ్లి చూస్తే మాత్రం సైట్ ఓపెన్ కావడంలే దని సమాధానం చెబుతున్నారు. దీంతో వారు ఆవే దన చెందుతున్నారు. ఉన్నతాధికారులు మాత్రం ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హులందరూ దర ఖాస్తు చేసుకొనే అవకాశం ఉంటుందని సెలవిస్తు న్నారు. కానీ, వారి మాటలు వట్టివేనని తేటతెల్లమ వుతున్నది. అధికారులు మాత్రం నిరంతరం అంటు న్నారు. కానీ, నెలలో ఒక్క మొదటి మంగళవారం మాత్రమే స్లాట్ బుకింగ్ చేసుకొనే అవకాశం ఉంటు న్నది. దీంతో పలు గ్రామాల దివ్యాంగులకు ఏడు నెలలు గడిచినా వారికి పింఛన్ అందడం లేదంటే అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థమవుతున్నది. కొంతమందికి గతంలో ఇచ్చిన సర్టిఫికెట్ల కాల పరి మితి ముగిసింది. దీంతో వారు మరోసారి రెన్యువల్ చేసుకోవాలనే నిబంధన ఉంది. అలా అయితేనే వారికి పింఛన్ నిరంతరంగా వస్తుంది. లేకుంటే నిలి పివేస్తున్నారు. రెన్యువల్ చేసుకొనే అవకాశం కూడా వారికి లేకపోవడంతో ఏడు నెలలుగా పింఛన్ రావ డం లేదు. ఉన్నతాధికారులు నిరంతరంగా అందు బాటులో ఉంటుందని చెబుతున్నా మీసేవ కేంద్రా ల్లో మాత్రం నిరాశ తప్పడం లేదు. అసలు వెబ్‌సైట్ ఓపెన్ కాకపోవడంతో వారు మళ్లీ మంగళవారం కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. పింఛన్లు రాని దివ్యాంగులకు న్యాయం జరిగేదెప్పుడో...

అమ్మవారి శోభాయాత్రలో పాల్గొన్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట,అక్టోబర్15: ప్రజలందరి సహకారంతో సిద్దిపేటను అభివృద్ధిలో రాష్ట్రంలోనే నెంబర్‌వ న్‌గా తీర్చిదిద్దానని, అమ్మవారి అనుగ్రహం అం దరిపై ఉండాలని మొక్కుకున్నట్లు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ పంచము ఖి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి శోభా యాత్రలో మంగళవారం ఆయన పాల్గొని ప్రత్యే క పూజలు చేశారు. పోతరాజుల విన్యాసాలను తిలకించారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లా డుతూ.. కనీవినీ ఎరుగని రీతిలో అమ్మవారి ఉత్సవాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతు లతో ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు.అంబేద్కర్ నగర్ అభివృద్ధి కోసం ,సిద్ది పేట అభివృద్ధి కోసం చివరి శ్వాస వరకు కృషిచే స్తానన్నారు. ఇంత గొప్ప వేడుక నిర్వహించిన కన కరాజు బృందానికి హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గ్యాదరి రవీందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి,సీనియర్ నాయకులు సోమి రెడ్డి, గుండు భూపేశ్, యువజన విభాగం నియో జకవర్గ అధ్యక్షుడు రజనీ కాంత్‌రెడ్డి, జువ్వన్న కన కరాజు, సుశీల్, మహిపాల్‌గౌడ్, భాస్కర్,రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు హైటీడీఎస్ నీటి సరఫరా

ప్రమాదంలో సామాన్యుల ఆరోగ్యం - ఇస్నాపూర్, చిట్కుల్‌లో తాగునీటి ఎద్దడి

పటాన్‌చెరు, అక్టోబర్ 15: తాగునీటి సరఫరా లో నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలమీదకు వస్తున్నది. పటాన్‌చెరు ప్రాంతంలో నాలుగు దశాబ్దాలుగా అభివృద్ధికి సమాంతరంగా కాలుష్య సమస్య తిష్ట వేసింది. ఫార్మా, బల్క్‌డ్రగ్, రసాయన పరిశ్రమల వ్యర్థాలు చెరువులు, కుంటలు, బోరుబావులను కలుషితం చేశాయి. పరిశ్రమలకు దగ్గర ఉన్న గ్రా మాల్లో ఎక్కడ బోరు వేసినా ఘాటైన వాసనతో కూడిన కాలుష్య నీరు బయటకు వస్తున్నది. స్థాని కులు ఈ నీటిని వాడటం తగ్గించుకున్నారు. ఆరో గ్యాలకు ప్రమాదకరం అని కొందరు సుప్రీంకో ర్టుకు, గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లారు. ప్రజలకు సురక్షి తమైన తాగునీటిని అందజేయాలని కోర్టులు ఆర్డ ర్ ఇచ్చి దశాబ్దాలు దాటాయి. మిషన్ భగీరథతో ఇన్నాళ్లు సురక్షితమైన తాగునీటిని పొందిన ప్రజ లకు ఇప్పుడు సర్కార్ నిర్లక్ష్యం ప్రాణాలమీదకు తెస్తున్నది. మిషన్ భగీరథ నీటి పంపిణీలో నిర్ల క్ష్యం కారణంగా కలుషిత గ్రామాలకు పూర్తిస్థాయి లో తాగునీరు అందట్లేదు. పంపిణీ వ్యవస్థ చూసే గ్రీడ్ విఫలమై కాలుష్య గ్రామాలకు సరిపోను తాగునీరు ఇవ్వడం లేదు. ఎప్పుడు మరమ్మ తులు, పైప్‌లైన్ పగిలింది వంటి సమాధానాలతో వారు కాలం వెళ్లదీస్తున్నారు. గ్రిడ్ వైఫల్యాలతో ఇస్నాపూర్, చిట్కుల్, ముత్తంగి, ఇంద్రేశం గ్రామా లు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. శర వేగంగా పెరుగుతున్న జనాభాకు సరిపోను తాగు నీటిని ఇవ్వలేక పంచాయతీలు చేతులెత్తేస్తున్నా యి. నీటి సరఫరా పర్యవేక్షించే ఇంట్రా అధికా రులు కూడా పైనుంచి నీరు రానిది తామేమి చేయ లేమని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు.

గరళం సరఫరా..

ఇస్నాపూర్, ముత్తంగి, చిట్కుల్ గ్రామాల్లో మిషన్ భగీరథ గ్రిడ్ నుంచి నీరు సరఫరా రాకపోవడంతో ప్రజలకు తాగునీరు అందజేయడం సమ స్యగా మారింది. నీటి ఎద్దడిని తట్టుకునేందుకు బోరువాటర్‌ను ప్రజలకు నల్లాల ద్వారా సరఫరా చేస్తున్నారు. సుప్రీంకోర్టు, గ్రీన్ ట్రిబ్యునల్ ఈ నీరు ప్రమాదకరం అని తేల్చాయి. కాలుష్య గ్రామాలకు ఉచితంగా తాగు నీటిని అందజేసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఆదేశాలిచ్చినా విస్మ రిస్తున్నారు. ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి బోరునీటిని మిక్స్‌చేసి ప్రజలకు సరఫరా చేయడం విచారకరం. పరిశ్రమల ఉత్పత్తుల అవశేషాలు నీటి లో ఉన్నాయని పలు పరిశోధనల్లో తేలింది. యాంటీబయోటిక్స్, ఆర్సా నిక్, హెవీ మెటల్స్ ఇక్కడి నీటిలో వెలుగుచూశాయని పలు పరిశోధక బృందాలు విదేశీ జర్నల్స్‌లో ప్రచురించాయి. ఈ ప్రమాదకర నీటినే ప్రజ లకు తాగునీటిలో కలిపి లేదా నేరుగా సరఫరా చేస్తుండడం ప్రమాదకరం. తెలిసి ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో నెట్టడం అనవచ్చు.

ఇస్నాపూర్‌లో రిపోర్టులు ఇలా..

ఈ ఏడాది మే 20న మిషన్ భగీరథ ఇంటర్నల్ వాటర్ క్వాలిటీ మానిట రింగ్ లెబోరేటరీ సదాశివపేట అధికారులు ఇస్నాపూర్ సంప్‌లో శాంపిల్స్ సేక రించి ల్యాబ్‌లో పరీక్షించారు. మిషన్ భగీరథ నీటితో పాటు ఈ సంప్‌లో బోరు నీటిని కలపడంపై వచ్చిన అభ్యంతరాలు వ్యక్తమైన నేపథ్యంలో అధికారులు నీటిని కలుపుతున్న అన్ని బోర్ల శాంపిల్స్ సేకరించారు. అధికారులు పరిశీలిం చిన శాంపిల్స్‌లో వరుసగా టీడీఎస్ 286, 1046, 1215,1241,520, 864 టీడీఎస్‌లుగా వచ్చాయి. మంజీర నీరు, మిషన్ భగీరథ తాగునీరు 160 టీడీ ఎస్ నుంచి 180 టీడీఎస్ మాత్రమే ఉండాలి. 300 టీడీఎస్ వరకు మాత్రమే తాగునీటికి ఉపయోగించాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్‌వో) తెలి యజేస్తున్నది. మన దేశంలోని ఐఎస్‌బీ, బీస్ సంస్థలు కూడా దాదాపుగా ఇదే స్థాయి టీడీఎస్‌ను వాడాలని కోరాయి. ఇస్నాపూర్ సంప్‌నుంచి ఫైనల్‌గా సర ఫరా అయ్యే నీరు 864 టీడీఎస్‌గా ఉంది. పీహెచ్ 7.6గా నమోదైంది. అది ల్యాబ్ రిపోర్ట్ ప్రకారం. పైగా ఈ రిపోర్టులో సూక్ష్మమైన పరిశ్రమల వ్యర్థాల గుట్టు తేలలేదు. కేవలం తాగునీటి లక్షణాలు మాత్రమే పరీక్షించారు. హెవీమె టల్స్, ఆర్సానిక్, యాంటీ బయోటిక్స్‌కు సంబంధించిన పరీక్షలు చేయలేదు. ఈ స్థాయి నీటిని వంటలకు, తాగునీటికి, స్నానాలకు వాడితే ఇబ్బందికరం. మిషన్ భగీరథ నీరు, బోరు నీరు రెండు కలవడంతో 864 టీడీఎస్ వచ్చింది. 180 టీడీఎస్ నీటిని మాత్రమే సరఫరా చేసే మిషన్ భగీరథ అధికారులు 864 టీడీఎస్ నీటిని ప్రజలకు అందజేయడంపై ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయ కపోవడం ఆందోళన కల్గిస్తున్నది. చాలాసార్లు మిషన్ భగీరథ నీరు రానిపక్షంలో నేరుగా బోరునీటినే సరఫరా చేస్తారు. ఇప్పటికే ఈ ప్రాంతం రోగాలకు నిల యంగా మారింది. పెద్దపట్టణాల స్థాయిలో దవాఖానలు వెలిశాయి. సుప్రీం కోర్టు, గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభు త్వానికి ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందజేయాలనే ఆలోచనే లేదు. కిం దిస్థాయిలో సరఫరా చేసే పంచాయతీ సిబ్బంది ప్రజలకు ఏ నీరైనా ఒకటే అని భావిస్తున్నారు. కలుషిత నీటి సరఫరా ప్రజారోగ్యానికి సవాల్‌గా మారింది.